ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్


మెయిన్‌లో..

## పారిశుద్ధ్య కార్మికులకు
# ఉచిత డెంటల్ చికిత్స

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లా లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ఎంఓ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

## చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని
# పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/చొప్పదండి:** గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న చొప్పదండి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## శానిటేషన్‌లో పనిచేసే
# కార్మికులను కొనసాగించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శానిటేషన్ విభాగంలో పనిచేసే కార్మికులను కొనసాగించాలని ఏఐటీయూసీ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ రామగుండం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున అడిషనల్ కలెక్టర్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ జే అరుణశ్రీకి పలు సమస్యల మీద వినతి పత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగంలో పని చేసే పది మందిని నాలుగు డివిజన్ లాకు ఒక జోన్ గా ఏర్పాటు చేసి ఆ జోనుకు ఒక మొకద్దాంను నియమించడం జరిగిందని, వారి కింద పదిమంది పనిచేస్తున్నారనీ, గత 8 సంవత్సరాల పైగా పనిచేస్తున్నటువంటి వారిని ఇతర పనులకు వాడుకోవడం మానుకోవాలని తక్షణమే వారి స్థానాలకు వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అట్లాగే మున్సిపల్ ప్రాంతంలోని నర్సరీలో పనిచేస్తున్నటువంటి నర్సరీ కార్మికులను శానిటేషన్ విభాగానికి పంపియడం సరైన విధానం కాదని, వారు గత 20 సంవత్సరాలుగా నర్సరీలో పనిచేస్తున్నారని తక్షణమే వారిని నర్సరీలో కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు.ర్యాగ్ పిక్కర్ కార్మికులను కూడా ఆదుకోవాలని వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని, అనంతరం అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ జె అరుణ శ్రీ స్పందించి ఏఐటీయూసీ ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/ధర్మపురి :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఈ విషయాన్ని గ్రామాల ప్రజలకు వివరించి చెప్పాలని తద్వారా బిజెపి బలపరుస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాల్సిందిగా బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,లోకల్ బాడీ ఎన్నికల ఇంచార్జి పొనుగోటి పాపారావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాం సుధాకర్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలో బుధవారం బిజెపి నేతలు,కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జరపు లవన్,నాయకులు దొనకొండ నరేష్, నల్లవెల్లి సుజన్ రెడ్డి,తిరుమందాసు సత్యనారాయణ, కుమ్మరి తిరుపతి, మధుసూదన్ పాల్గొన్నారు.



## యువతతోనే ఎగ్లాస్‌పూర్ అభివృద్ధి

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ సర్పంచి అభ్యర్థినిగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజా పంథా) నాయకురాలు కామ్రేడ్ జూపాక మమత శ్రీనివాస్ బుధవారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. యువతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారికి ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు. తన భర్త జూపాక శ్రీనివాస్ ఉన్నత విద్యావంతుడు, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కావడంతో ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రజల ప్రోత్సాహంతో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు.

## స్వగ్రామం చేరుకున్న గల్ఫ్ మృతదేహం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామానికి చెందిన గుర్రం సురేష్ (45) బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశమైన ఇరాక్ వెళ్లి అక్కడే పనిచేస్తూ మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా ఎట్టకేలకు బుధవారం సురేష్ మృతదేహం స్వగ్రామం చేరుకుంది.ధీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు సురేష్ కు భార్యా ఇద్దరు కూతుళ్లు,వృద్ధురాలైన తల్లి వుండగా విగతాజీవి గా ఇంటికి చేరిన సురేష్ భౌతిక కాయాన్ని చూసి వారు బోరున విలపించారు.మృతదేహాన్ని రప్పించేందుకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇరాక్ ఎంబసీ అధికారులతో పలు మార్లు మాట్లాడి సహకారాన్ని అందించారని న్యాయవాది జాజాల రమేష్ తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామ సర్పంచి ఎన్నికల్లో అభ్యర్థిగా పాల్గొంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంగోతు రవి కుమార్‌కు మద్ధతుగా హైదరాబాద్ నుంచి వచ్చిన 15 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు బుధవారం గ్రామంలో ప్రచారం చేపట్టారు. తమ తోటి ఉద్యోగి అయిన రవికుమార్‌ను ఎన్నికల్లో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఇంటింటికి వెళ్లి ఉన్నత విద్యావంతుడైన రవికుమార్‌ను గెలిపించడం ద్వారా గ్రామంలో అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడ్తున్న రవికుమార్‌ను అందరూ ఆదరించాలన్నారు. ప్రధానంగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు శిక్షణ కేంద్రాన్ని కూడ ఆయన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచిగా రవికుమార్‌ను గెలిపించాలని ప్రజలను వారు కోరారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణ సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకురావడం అందులో భాగంగా మొదట కరీంనగర్ పట్టణంలో సీఎం అస్యూరెన్స్ కింద హడావుడిగా ప్రారంభించిన పనులు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ పనుల గురించి ప్రజలు పట్టణంలో అనేక ఇబ్బందులుకు గురవుతున్నారు. అర్ధాంతరంగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ఈ విషయంలో జిల్లా మంత్రి వర్యులు సానుకూలంగా స్పందిస్తున్నారు. కావున మంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కరీంనగర్ పట్టణంలో వీధి దీపాలు ఎక్కడ సమస్యపై చర్చించగా, గతంలో స్మార్ట్ సిటీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పని కాలం ముగిసినందున అన్ని వసతులతో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ గారు చెప్పడం జరిగింది. కరీంనగర్ పట్టణంలో ఉన్నటువంటి నిరుపేదలకు డబుల్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు గురించి ఎల్‌వన్, ఎల్‌టు, ఎల్ త్రీ లిస్టుల గురించి వారితో మాట్లాడడం జరిగింది. కమిషనర్‌ను కలిసిన వారిలో అంజన్ కుమార్ తో పాటు మాజీ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, పలిశెట్టి భూమయ్య, కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి, మడుపు మోహన్, వీర దేవేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల బీజేపీ నాయకుడు ఏలేటి రఘుపతి రెడ్డి సతీమణి నిర్మల భోగంపాడు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇళ్ళందకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, గ్రామ బీజేపీ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, మండలంలో భారతీయ జనతా పార్టీ సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు. ఈ విజయంతో మండలంలోని అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బలపరిచిన అభ్యర్థిని ఎన్నుకున్నటువంటి గ్రామ ప్రజలకు తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ సర్పంచ్ అలేటి నిర్మల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుల సహకారంతో అత్యధికంగా కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి బోగంపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి, శీలం రవీందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన కామర్స్ కళాశాలలో ఎత్నిక్ డే



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎథ్నిక్ డే కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ వాణిజ్య, వ్యాపార కళాశాల ప్రతి సంవత్సరం నిర్వహించే ఒక సాంస్కృతిక కార్యక్రమం. దీనిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ ముఖ్య అతిధిగా తన సతీమణితో సాంప్రదాయ దుస్తులలో వచ్చి కృష్ణాష్టమి ప్రతీక అయిన ఉట్టి కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయాలను మరవకూడదని, జాతి గౌరవాన్ని పెంపొందించే ఆచారాలను ముందుకు తీసుకెళ్లాలని, తమ ఆచారాలకు సంబందించిన పండగలను జరుపుకొని జాతి ఐక్యతకు, భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండి దేశ సంస్కృతిని గౌరవించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు సంప్రదాయానికి ప్రతీకలైన వినాయక చవితి, దసరా, దీపావళి, క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ, సంక్రాంతి మొదలైన పండగలను జరుపుకోవడం చాలా ఆనందకరమని ఈ సాంప్రదాయాలను ముందుకు తరాలకు తీసుకెళ్లాలని తెలియజేశారు. వాణిజ్య కళాశాల ప్రిన్సిపాల్, కార్యక్రమ అధ్యక్షులు డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ, ఈ సాంప్రదాయ దినోత్సవాన్ని జరుపుకోవటమే తమ కళాశాల ఆచారమని విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా ఈ ఎత్నిక్ డే ను జరుపుకుంటామని ఇది కళాశాల విద్యా సంవత్సరంలో భాగమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా|| డి.సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా|| ఎస్.రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, అధ్యాపకులు డా|| నజిముద్దీన్ మున్వర్, డా|| పద్మావతి, డా|| శ్రీవాణి, డా|| కృష్ణ కుమార్, డా|| తిరుపతి, డా|| మనోజ్ కుమార్, డా|| నరేష్, డా|| పరశురాం, సావిత్రి, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థినులు ఉత్సాహంగా పట్టు చీరలు, ధోవతులు, కుర్తాలు, పైజామాలు వంటి సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని రక రకాల పిండి వంటలను పంచుకున్నారు.

## పార్థిహ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మేడిపల్లి రాధమ్మ , కంకణాల నరసింహారెడ్డి లు అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పార్థిహ దేహాలకు పూలమాలలు వేసి నివారణ అర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలను ఓదార్చి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తోపాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తో పాటు కార్యకర్తలు ఉన్నారు.

## అనారోగ్యంతో ఇద్దరు మృతి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన కంకణాలు నరసింహారెడ్డి 70 సంవత్సరాలు వ్యక్తి మృతి చెందగా ఇదే గ్రామానికి చెందిన మేడిపల్లి రాధమ్మ 68 సంవత్సరాలు గల మహిళ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. కాగా మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తోపాటు నాయకులు పరామర్శించి పార్థిహ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** తనను సర్పంచిగా ఎన్నికల్లో గెలిపిస్తే రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని టిటిఎస్ అంతర్గాం గ్రామ సర్పంచి అభ్యర్థి గీట్ల శంకర్‌రెడ్డి అన్నారు. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతో వీవింగు, స్పిన్నింగు మిల్లుల కార్మికుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. బుధవారం మహిళలు, యువకులతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. టూత్‌పేస్టు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూదరి సత్తయ్యగౌడ్, జమ్ముల రామారావు, కుర్ర నూకరాజు, చింతల ప్రసన్న, బానాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాందిశీకుడినే ఎన్నికల్లో గెలిపించండి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామ సర్పంచి ఎన్నికల్లో ఫుట్‌బాల్ గుర్తుపై పోటి చేస్తున్న బర్మా కాందిశీకుడు ఇండిబెల్లి రామకృష్ణ(విజయ్)ను ఎన్నికల్లో గెలిపించాలని బర్మా, శ్రీలంక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్ బుధవారం తెలిపారు. స్థానికేతరులను ఎన్నికల్లో గెలిపిస్తే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వీవింగు, స్పిన్నింగు మిల్లుల కార్మికుల సమస్యలు పరిష్కారం కావన్నారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆశీర్వాదంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాందిశీకుడైన రామకృష్ణను గెలిపించడం ద్వారా స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ విషయంలో కాందిశీకులందరూ ఐక్యంగా ఉండి రామకృష్ణకు మద్ధతు ఇవ్వాలని ఆయన కోరారు. కొందరు కాందిశీకులు ఐక్యత పాటించకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనివల్ల అందరికి నష్టం ఏర్పడుతుందని, ఐక్యంగా ఉన్నప్పుడే మిల్లులకు సంబంధించిన వేతన బకాయిలు, ఇంటి నివాస స్థలాల కేటాయింపు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.

## దుర్గం నాగేష్ సేవలకు దక్కిన గౌరవం!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ ఛైర్మన్ దుర్గం నగేష్(నాగేశ్వర్‌రావు) చేస్తున్న సామాజిక సేవలకు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటి(జిహెచ్‌యు) డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్‌కు నగేష్‌ను ఎంపిక చేసింది. ప్రతి ఏటా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సామాజిక సేవకులను గుర్తించి ప్రతిష్టాత్మక డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సమాజసేవలో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్న నగేష్‌కు ఈనెల 13న చెన్నైయిలో జరగనున్న అమెరికా గ్లోబల్ యూనివర్శిటి వార్షిక మహోత్సవ వేదికపై ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేయనున్నట్లు వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ పి.మాన్యువెల్ తెలిపారు. ఈ సందర్భంగా నగేష్‌ను పలువురు అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.

# కోరుట్లలో మానవ హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి మానవ హక్కుల పరిరక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రాముఖ్యతను వివరించార్గు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజక్గుమార్, యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ప్రాముఖ్యతను వివరించి, యువతలో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ , అధ్యాపకులు, విద్యార్థులు మానవ హక్కులను కాపాడుతూ సమాజంలో న్యాయం, గౌరవం, సమానత్వం కోసం కృషి చేయాలని సంకల్పం చేశారు.




## బీర్పూర్ రోళ్లవాగు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తా

**ప్రజాపక్షం/బీర్పూర్:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏలామట్ల హరీష్ బుధవారం రోజున ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఉప సర్పంచ్ గా ఉన్నప్పుడు బీర్పూర్ గ్రామానికి చాలా సేవలు చేశాను అలాగే ఇప్పుడు నాకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే రోళ్ళ వాగు ప్రాజెక్టును లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని కలుపుకొని పర్యాటక కేంద్రంగా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు అలాగే రైతులకు పంట పొలాలకు నీరు లేకుండా చూసుకుంటానని గ్రామంలో నిరుపయంగా ఉన్న గ్రంథాలయాన్ని పునః ప్రారంభించి అన్ని రకాల పాఠ్యపుస్తకాలు న్యూస్ పేపర్ వేయించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా మరియు ఊరిలో మురికి కాలువలు సిసి రోడ్లు బతుకమ్మ ఘాట్ మరియు బీర్పూర్ గ్రామంలో డబల్ రోడ్డు నిర్మాణానికి డబల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు మన గ్రామంలో నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ మరుగుదొడ్ల నిర్మాణానికి యువత ఆడుకోవడానికి గ్రౌండ్ ఏర్పాటు చేసి వ్యాయామం కోసం సామాగ్రి సమకూర్చుతాననిఇతర సమస్యలు ఏమి ఉన్న నిరంతరం ప్రజల మధ్యలో ఉండి చేయిస్తానని అన్నారుబీర్పూర్ లో నీ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరు.



## ముత్యంపేటలో అర్ధరాత్రి వేళ పోస్టర్ల హల్చల్

**ప్రజాపక్షం/మల్లాపూర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముత్యంపేట సర్పంచ్ ఎన్నికకు పోలింగ్ నేడు జరగనుండగా బుధవారం వేకువ జామున ఆ సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయొద్దంటూ ఆలోచించుకోండి ఓటర్లారా అంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముద్రించిన వాల్ పోస్టర్లు ప్రత్యక్షమై గ్రామంలో హల్చల్ చేశాయి. సర్పంచ్ బరిలో ఉన్న వ్యక్తి గతంలో ఎన్నో తప్పిదాలు చేశారంటూ గుర్తు తెలియని వ్యక్తులు పోస్టర్లను సృష్టించి మంగళవారం అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా ఓటర్లకు చేరేలా వారి గుమ్మాల ముందు పడేసి వెళ్ళగా బుధవారం ఉదయం పోస్టర్ల కలకలం బయటకు పొక్కింది. ఓకే సర్పంచ్ అభ్యర్థి పైనే గురిపెట్టి ఇలా పోస్టర్లు ఓటర్ల ఇంటిముందు పడేసి వెళ్లడం హాట్ టాపిక్ గా మారింది.

## గ్రామ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటా

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పడిగే అంజయ్య బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంఅంజయ్య మాట్లాడుతూ గతంలో ఎంపిటిసి ఆ కొనసాగుతూ గ్రామానికి ఎన్నో సేవలు అందించాను. ప్రతి క్షణం ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన. ప్రజా సమస్యలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేస్తానన్నారు. మన గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిదుత అన్నారు. గ్యాస్ పోయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొప్పురమేష్, పిట్ల సురేష్,పిట్ల అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/బీర్పూర్ :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సైండ్ల శ్రీనివాస్ బుధవారం రోజున ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని అలాగే రిమోట్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీర్ పూర్ లో ని వ్యవసాయ భూములకు ప్రతి గుంటకు నీరు అందించడమే లక్ష్యంగా అలాగే డ్రైనేజీ వ్యవస్థ వీధిలైట్లు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతానని అన్నారు. ప్రతి అర్హులైన వారందరికీ పెన్షన్ ఇప్పిస్తానని ఏ సమస్య ఉన్న నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ఐదు సంవత్సరాలు ఒక సేవకుడిలా పని చేస్తానని అన్నారు.

## జాగృతి వారపత్రిక ద్వారా పోస్టల్ సిబ్బందికి సన్మానం

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గత 78 ఏళ్లుగా జాగృతి వార పత్రిక తెలుగు పాఠకకులకు జ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ, సమాజాన్ని జాగృతం చేస్తూ పాఠకులలో జాతీయ భావాలను పెంపొందించడమే కాకుండా మన సంస్కృతి, సాంప్రదాయాలను, పండగలను గురించి ప్రత్యేక వ్యాసాలతో, కథనాలతో వాస్తవవిషయాలను మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలను మన ముందు ఉంచుతుంది.ఈ పోస్టల్ సిబ్బంది యొక్క సేవలను గుర్తించి జాగృతి వార పత్రిక, కోరుట్ల ఆధ్వర్యంలో కోరుట్ల పోస్టల్ కార్యాలయ సిబ్బంది అందరికి మర్యాద పూర్వకంగా సన్మానం చేయడం జరిగింది. సన్మాన గ్రహీతలో పోస్ట్ మాస్టర్ లోకిని గంగాధర్, క్లర్కులు పి.సంతోష్, యు.ఉపేంద్ర, పోస్ట్ మ్యాన్ లు నారాయణ, చైతన్య, ఉస్మాన్, రాజేంద్రప్రసాద్,ప్యాకర్ ఎం.ఎ. రహమాన్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి పత్రిక చందాదారులు గుండు సాయి మధుకర్, వడ్లకొండ రాజగంగాధర్,గట్ల శివకుమార్, గంగుల రాజ్ కుమార్, రొండి రవికుమార్, కొమ్మనపెల్లి గంగాధర్, రొండి ధార్విక్ ఆర్యమన్ లు పాల్గొనడం జరిగింది.




## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/కరీంనగర్:** మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, హక్కులు, పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డిఎల్ఎస్ఎ అడ్వకేట్ రాజారెడ్డి, మహిళలు రోజు వారీ జీవితంలో ఎదుర్కొనే హింసల నుంచి రక్షణ పొందేలా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు ఎంత ముఖ్యమైనవో వివరించారు. ఇంటిలో జరిగే శారీరక, మానసిక, ఆర్థిక, వేధింపులన్నీ గృహ హింస చట్టం 2005 కింద నేరాలుగా పరిగణించబడుతాయని, మహిళలు ఇలాంటి పరిస్థితుల్లో న్యాయ సహాయాన్ని పొందే పూర్తి హక్కు ఉందని చెప్పారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు 2013లో ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం అసభ్య వ్యాఖ్యలు, అవాంఛిత స్పర్శలు, అనుచిత ప్రవర్తన వంటి వాటికి కఠిన శిక్షలు విధించబడుతాయని వివరించారు. ప్రతి సంస్థలో మహిళల కోసం అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉండటం తప్పనిసరి అని, మహిళలు బెదిరింపులు లేకుండా ఫిర్యాదు చేసే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. తర్వాత రిటైర్డ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు రాజ్యాంగం ద్వారా పొందిన హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వ హక్కు ప్రకారం పురుషులుమహిళలు ఎలాంటి తేడా లేకుండా సమాన అవకాశాలు పొందాలని రాజ్యాంగం స్పష్టం చేస్తుందన్నారు. లింగాన్ని ఆధారంగా చేసుకొని వివక్ష చూపడం పూర్తిగా నిషేధించబడిందని, మహిళలు విద్య, ఉద్యోగం, ఆస్తి, పర్సనల్ డెసిషన్ల విషయంలో పూర్తి స్వేచ్ఛ కలిగి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్పర్సన్ ధనలక్ష్మి, మెప్మా పిడి స్వరూప రాణి, సిడిపిఓలు సబిత, సుగుణ, శ్రీలత, డిసిపిఓ పర్వీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ సఖి అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారిక కేంద్రం సిబ్బంది, సఖి సిబ్బంది, డిసిపియు సిబ్బంది, మహిళలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## పరామర్శ..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ప్రముఖవైద్యులు డాక్టర్ సత్యనారయణ స్వామికి ఇటీవల మాతృవియోగం చెందటం వలన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లారెడ్డిపేటకు వచ్చి భాదితకుటుంబాన్ని పరామర్శించారు.వయోభారంతో మృతి చెందిన బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని తమసంతాపాన్ని వెలిబుచ్చారు.ఆమె సంతానమైన కుమారులను,మనుమడు డాక్టర్ అభినవ్ లను పలకరించారు. ఆయన వెంట తోట ఆగయ్య,సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కొండ అంజనేయులు,బీఆర్ఎస్ నాయకులు తదీతరులు ఉన్నారు.

## గెలిస్తే వేతనం రూపాయే తీసుకుంటా

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట సర్పంచ్ బరిలో ఉన్న గడ్డంజితెందర్ బరిలో ఉన్నారు.మేజర్ గ్రామపంచాయితీ పీఠం ఎవరి దక్కుందన్న తరుణంలో ఆనలుగురు టగ్ అఫ్వార్గా ఉన్నారు.స్వతంత్ర్య అభ్యర్థులు చాల కీలకం కానున్నారు.రిమోట్ గుర్తుకు ఓటును వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.గెలిస్తే ఒకరూపాయి వేతనం తీసుకుని మిగితా అనాథలకు,డేకెర్ సెంటర్కు ఇచ్చివేస్తానని ప్రజాపక్షం మీడియాతో మాట్లాడారు.పోస్ట్ గ్రాడ్యూయెట్ పూర్తి చేసుకున్నానని యువతకు ప్రాదన్యత ఇస్తానని కల్లబొల్లి మాటలు చెప్పనని, అభివృద్ధికి పట్టం కడుతానని హామి ఇచ్చారు. గ్రామానికే ఆదర్శంగా ఉంటానని గ్రామస్థులకు,ఓటర్లకు మాటిచ్చారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో తనిఖీలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్కుమార్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం అధికారులతో మాట్లాడి ఎన్నికల నిర్వహణలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ తో పాటు కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచారంలో సుడిగాలిలా దూసుకుపోతున్న కొండశ్రీను

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా కొండ శ్రీను బుధవారం భారీ ఎత్తున ప్రజల మద్దతుతో ర్యాలీగా బయల్దేరి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండ శీను మాట్లాడుతూ ప్రజలు సర్పంచ్ గా నాకు అవకాశం ఇస్తే ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ప్రజల అభివృద్ధి కొరకై కృషి చేస్తానని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని, అన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేస్తానని అన్నారు. వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రంధాలయ భవన నిర్మాణం కృషి చేస్తానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజలు గమనించి గ్రామపంచాయతీ సర్పంచ్గా టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా మంద బాల్రెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద బాల్రెడ్డి మాట్లాడుతూ. గత 20 సంవత్సరాలుగా ఏ పదవి లేకున్నా మన గ్రామానికి ఎన్నో సేవలు అందించాను. ప్రతి క్షణం ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన అర్ధరాత్రి అపద వచ్చిన మీకు తోడుగా నిలిచిన, ఇప్పుడు ప్రజా క్షేత్రంలో నాకు మీకు ఇంకా సేవ చేసే అవకాశం వచ్చింది కాబటి మీ అందరి ఆశీర్వాదం ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చాను గ్రామ అభివృద్ధి నా లక్ష్యం ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కౌశిక హరి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బసంత్నగర్ సిమెంటు ఫ్యాక్టరి కార్మిక సంఘం నాయకుడు కౌశిక హరి పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. స్థానిక తబితా ఆశ్రమంలో చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంచారు. అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారంగుల కుమార్, గంగాధర్, గంగప్రసాద్, దేవేందర్, అర్జున్, శ్రీనివాస్, శ్రీనివాస్, కుమార్, శెట్టి రాజశేఖర్లు పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రత

## జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మొదటి విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పకడ్బందీగా అన్ని రకాల భద్రతా చర్యలను చేపట్టారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఈ మేరకు అధికారులు,సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీమ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ,పోలీసు అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు చేశారు.ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.అంతేకాక,ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్,సాధారణ,అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి,అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు.ప్రజలు,అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు,బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని,ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,బైంసా




ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఆర్ ఎస్ఐలు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ ప్రజా వీరుడు,సామాజిక విప్లవ యోధుడు పండుగ సా యన్న 90వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవోస్ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ,నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ,పండుగ సాయన్న తెలంగాణ బంధూక్,బహుజన వర్గాల పోరాట యోధుడు అని కొనియాడారు.''పెద్దోళ్ళని కొట్టి పేదలకు పండుగ ఏసి అన్నం పెట్టిన పండుగ గా ఆయన ను అభివర్ణించారు.మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజలందరూ పండుగ సాయన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఇప్పటికీ పండుగలా జరుపుకుంటారని గుర్తు చేశారు. ముఖ్య అతిథులుగా న్యాయవాదులు గంగాధర్ ముదిరాజ్,సుంకరి రాజు పాల్గొన్నారు.సంఘ నాయకులు మాట్లాడుతూ,పండుగ సా యన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న, ముదిరాజ్ నిర్మల్ జిల్లా నాయకులు పాత్లర్ల హరీష్ ముదిరాజు,బర్మాచిన్నయ్య,ముదిరాజ్,సుంకరి పోతన ముదిరాజ్,సారంగాపూర్ మండల నాయకులు దొంతుల శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో సర్పంచ్ ఎన్నికల సమావేశం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లా ఎన్నికల పరిశీలకులు మనోహర్ రాజు,మండల వ్యయ పరిశీలకులు భూమన్న మండలంలోని సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులకు రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలోని ఓటర్ లిస్టు ప్రకారం 2000 కు పైగా ఉంటే ఒక లక్ష యాభై వేలు వార్డు సభ్యులు 50 వేలు ఖర్చుల వివరాలు తెలుపాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఆవాసానికి విరాళం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామానికి చెందిన కుమారి జిలకర మహాన్విత జన్మదినం సంరద్భంగా తల్లి దండ్రులు మధు,నవ్య శ్రీశ్రీ వివేకానంద ఆవాసానికి పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది.శ్రీ వివేకానంద ఆవాసం బైంసా కమిటీ నిర్వహితులు మాట్లాడుతూ మహాన్విత ఆయురారోగ్యంగా ఉండాలని కోరుతూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు.

# నందిపేట్, డొంకేశ్వర్ మండల ప్రజలకు పోలీసు వారి విన్నపం

**ప్రజాపక్షం / నందిపేట్ :** ఎన్నికల సమయంలో వాట్సాప్ సోషల్ మీడియాలో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయరాదు. ఓటర్లు అందరు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని నందిపేట్ ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్‌ను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేం ద్రాలలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణను,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.వెబ్ కాస్టింగ్‌లో లోపాలు తలెత్తితే వెంటనే ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులను సంప్రదించి,వెబ్ కాస్టింగ్ పునరుద్ధరణ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణలో డిపిఓ శ్రీనివాస్,ఈడిఎం నదీమ్ ,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించినర సిపి

**ప్రజాపక్షం/బోధన్:** మొదడి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూత్‌లను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి ఛైతన్య బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను, సాలూరా మండలంలోని జాడి జమాల్ పూర్, సాలూర క్యాంప్, సాలూరా పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో సందర్శించారు. అనంతరం పోలింగ్ బూత్‌ల అధికారులతో సిపి మాట్లాడారు. మొదడి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలిస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన పోలిస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లోకి నోటా ఎంట్రీ

## ప్రాధాన్యత సంతరించుకొన్న నోటా

## అభ్యర్థుల గుండెల్లో ఇక వణుకే




**ప్రజాపక్షం/ఎడపల్లి:** లోకల్ పోరు ప్రారంభమై చివరి దశకు చేరుకున్న దశలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థులు సమరం సాగిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంతో పాటు ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తున్నారు. కానీ బ్యాలెట్ పేపర్‌లోని ఓ సింబల్ అభ్యర్థులకు దడ పుట్టిస్తుంది. గెలుపోటములను ప్రభావితం చేసే ఆ సింబల్ ఏంటో తెలుసా అదే నోటా ప్రతి ఎన్నికల్లో పోటీ చేసే ఎవరో ఒక అభ్యర్థికి ఓటేయాల్సిందే. అభ్యర్థుల తలరాతలు తలకిందులు చేసే వజ్రాయుధమే నోటా ఇప్పటి వరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనే నోటా ఉండగా, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను ఎన్నికల కమీషన్ ప్రవేశ పెట్టింది. ఎన్నికల్లో నోటాను కూడా కల్పిత అభ్యర్థిగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ప్రకటించింది. పంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల్లో నోటాకు ప్రత్యేకంగా గుర్తును కేటాయిస్తుంది.

### ప్రాధాన్యత సంతరించుకున్న నోటా...

ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుబులు పుట్టిస్తుంది. తమకు నచ్చని అభ్యర్థుల నుదుట చెమటలు పట్టించే సామాన్యుడి ఆయుధంగా నోటా మారుతోంది. అనేక ఎన్నికల్లో ఉనికిని చాటిన నోటా.. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ కింది వరుసలో కనిపించే నోటాకు కూడా ఓట్లు పడే అవకాశం ఉంది. పలు ఎన్నికల్లో నాలుగు, ఐదు స్థానాల్లో నోటాకు ఓట్లు నమోదయ్యాయి. దీంతో పంచాయతీ ఎన్నికల్లో సైతం నోటా కీలకంగా మారనుంది.

### కొద్దిపాటి ఓట్లలో సైతం నోటా కీలకం...

పంచాయతీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్లు మాత్రమే ఉంటాయి. అభ్యర్థులకు ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. అనేక సార్లు పోటా పోటీ ఓట్లు రావడం, టై అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. రాజకీయ, ధన బలం కలిగిన అభ్యర్థులను కూడా ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కానీ ఈ నోటా రూపంలో ఉన్న కల్పిత అభ్యర్థి మాత్రం పంచాయతీ బరిలో నిలిచే అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.

# పెద్దబాల శిక్ష రాజ్యమేలితే భవిష్యత్తులో అంధకారం ఉండదు

## గరికిపాటి నరసింహారావు

**ప్రజాపక్షం/బోధన్:** దేశంలో పెద్దబాల శిక్ష రాజ్యమేలుతే మానవ మనుగడ భవిష్యత్తులో అంధకారం ఉండదని విద్యార్థులు పెద్ద బాలశిక్ష అభ్యసించేలా ఉపాధ్యాయులు చూడాలని గరికిపాటి నరసింహారావు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ మోహన్, చక్రవర్తి ఆధ్వర్యంలో విద్యాదానం సర్వదానం ప్రధానం అంశాలపై గరికిపాటి నరసింహారావుతో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికిపాటి నరసింహారావు ప్రసంగిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ ఉండాలని అన్నారు. విద్యకు మూలం సరస్వతి దేవి అని, ఆమెకు నమస్కరించి విద్యను బట్టీ పట్టి కాకుండా ప్రేమతో చదివితే భవిష్యత్తు బాగుంటుందని సృష్టిలో దొంగలించలేనిది ఏదైనా ఉంది అంటే విద్యనే అని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెదలాలంటే తల్లిదండ్రులు భాధ్యత, గురువుల బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. విద్యా సంస్థలలో దేశభక్తి దైవభక్తి పెంపొందించేటట్లుగా విద్యా విధానం ఉండాలని గురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు దీనికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. దేశంలో తెలుగు భాష గాడి తప్పుతుందని పిల్లలు తెలుగు భాష మాతృభాష సాంస్కృతి పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బాల్యంలో చదువు అఆఇఈ లతోటే మొదలవుతుందని, నేటి కాలంలో ఏబీసీడీలతో మొదలు పెడుతున్నారని, అలా మొదలుపెడితే రాను రాను తెలుగు భాష పాఠ్య పుస్తకాలలో కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నందున ప్రతి విద్యా సంస్థలలో మొదటి క్లాసు తెలుగు పాఠ్యంతోటే మొదలు పెట్టాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రేమతో ఉండాలని, పిల్లల అలవాట్లను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గరికిపాటి నరసింహారావు ను జిల్లా కమీషనర్ సాయి చైతన్య, అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ట్రస్మా అధ్యక్షులు కొడాలి కిషోర్ లు శాలువాతో సత్కరించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు బందోబస్తు

## నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్‌లో గ్రామ పంచాయతీ మొదటివిడత ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూతులను పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను, సాలూరా మండలంలోని జాడి జమాల్‌పూర్, సాలూరా క్యాంప్, సాలూరా పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సన్నాహాలు తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావులేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలని తెలిపారు. అధిక ప్రాధాన్యత గల, సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని నియమించిన నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సి బ్బంది మర్యాదపూర్వకంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని సూ చించారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు నిరభ్యంతరంగా ఓటు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బోదన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ ఎస్‌హెచ్‌వో వెంకట్ నారాయణ, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ

**ప్రజాపక్షం/మందమర్రి :** మహిళలందరూ సింగరేణి సేవా సమితి అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింతాస్ ఆఫీస్‌లో బుధవారం జరిగిన 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ఆమె కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తన చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సమాజ సంక్షేమం పట్ల అపారమైన బాధ్యతతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలు, యువతీ యువకుల కోసం కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ కోర్సులు, కంప్యూటర్ ట్రైనింగ్, పోలీస్, ఆర్మీ రిక్రూట్మెంట్ కోచింగ్ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వస్తువులను హైదరాబాదులోని ఇంటర్నేషనల్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో విక్రయించే అవకాశాన్ని కల్పించేందుకు సింగరేణి యాజమాన్యం



ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శంకర్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మనీ, ట్రెజరర్ కవిత, సేవ సభ్యురాలు రజిత, సేవ కోఆర్డినేటర్ నెల్సన్, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి భరద్వాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/రెబ్బెన :** రెబ్బెన గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుర్గం భరద్వాజ్‌తో పాటు 13 వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించుకొని ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం రెబ్బెనలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆమె నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, బొమ్మినేని అహల్య దేవి, మాజీ సర్పంచ్ కుందారపు శంకరమ్మ, మన్యం పద్మ, ఎలకటి పద్మ, పులకడం వరలక్ష్మి, వడ్లూరి కవిత, రాపర్తి అశోక్, కనగాల మాణిక్యరావు, బాబ్బా బాయ్, గోగర్ల రాజేష్, చీలుముల నర్సింలు, బొమ్మనేని శ్రీధర్, ఆదే హనుమంతు, కొట్రాంగి రామచందర్, మోర్లే నరసింహ, వినోద్ జైస్వాల్, రాజేశ్వర్, దుర్గరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

# రక్షణ ప్రమాణాలు ఉద్యోగులు, సంస్థ భవిష్యత్తుకు కీలకం

### జిఎం మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం సాయిబాబు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా రక్షణ ప్రమాణాలు పాటించడం ఉద్యోగుల, సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమని శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం సాయిబాబు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5 గనిని బుధవారం వారు సందర్శించి గని కార్యకలాపాలను సమీక్షించారు.ఈ సందర్భంగా గని ప్లాన్ పరిశీలించి, బొగ్గు తీస్తున్న సీమ్ లలో అమలు చేస్తున్న రక్షణ చర్యలు, ప్రస్తుత భద్రతా ప్రమాణాలు, సాంకేతిక పరికరాల వినియోగం గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఏరియా జిఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ లో ఆర్కే5 గని రక్షణ విషయంలో ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్షణ పరికరాలను ధరిస్తూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యం 2,70,000 టన్నుల సాధన దిశగా వెళుతుందని చెప్పారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఇ) తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గనుల్లో పని చేసే ప్రతి ఒక్కరూ సేఫ్టీ డ్రిల్స్, మాక్ డ్రిల్స్, గాస్ మానిటరింగ్ పరికరాల వినియోగం, రూట్ కాజ్ అనాలిసిస్, హజార్డ్ ఐడెంటిఫికేషన్ వంటి రక్షణ చర్యలను క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు. గనుల్లో వెంటిలేషన్ సిస్టమ్స్, సపోర్ట్ సిస్టమ్స్, డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్ వంటి అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శూన్య ప్రమాదాలను లక్ష్యంగా పెట్టుకొని ప్రతి విభాగం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ శ్రీధర్, మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణాధికారి శివయ్య, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అభ్యర్థులు కచ్చితంగా పాటించాలి

### ఎంపిడిఒ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ

**ప్రజాపక్షం/మందమర్రి :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల నియమావళిని, ఖర్చుల పరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఎంపిడిఒ ఎన్ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, సిఐ శశిధర్ రెడ్డి సూచించారు. మందమర్రి మండలంలో బుధవారం అభ్యర్థులకు ఎన్నికల నియమాలు, ప్రవర్తనా నియమావళి, ఖర్చుల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాటించవలసిన నిబంధనలు, ప్రచార పద్ధతులు, నిధుల వినియోగంపై ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితులను వివరించారు. ప్రతి ఖర్చును పారదర్శకంగా, సరైన ఆధారాలతో నమోదు చేయాలని స్పష్టం



చేశారు. అభ్యర్థులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడకుండా చట్టపరమైన మార్గాల్లో ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల గౌరవంతో శాంతియుత ఎన్నికలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ ఆడిట్ అధికారి రమేష్ మాట్లాడుతూ అభ్యర్థులు సమర్పించవలసిన ఖర్చుల వివరాలు, బిల్లులు, రోజువారీ లెక్కల నిర్వహణ అంశాలను వివరించారు.

# మహిళలు ఆర్థికంగా స్థిరపడి నలుగురికి ఉపాధి కల్పించాలి

### జిఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమారాణి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు అందించే ఉచిత వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడి నలుగురికి ఉపాధి కల్పించాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, సేవా సమితి అధ్యక్షురాలు ఉమారాణి అన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సిఇఆర్ క్లబ్ లో బుధవారం జరిగిన 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ వేడుకల్లో వారు పాల్గొని టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంపూర్ లో సింగరేణి సేవా సమితి ద్వారా అనేక మంది మహిళలు ఉచిత వృత్తి శిక్షణ కోర్సులను నేర్చుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించుకోవడం ఆనందదాయకమని పేర్కొ




న్నారు. శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరై మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. కోర్సులను నేర్చుకోవడానికి మహిళలు ముందుకు వస్తే మరిన్ని నూతన కోర్సులను ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీనియర్ పిఒ ఎస్ సురేందర్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

### ఎన్నికల విధులలోఉన్న ఉద్యోగులను

# ఆన్‌డ్యూటీగా పరిగణించాలి

**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** తెలంగాణ రాష్ట్ర స్థానిక సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గొనే సింగరేణి ఉద్యోగులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని ఐఎన్ టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. మారుమూల దూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సంస్థ ఉద్యోగులను ఆన్ డ్యూటీకి బదులుగా స్పెషల్ లీవ్ వర్తింపజేయడం బాధాకరమని పేర్కొన్నారు. లీవ్ అనేది ఉద్యోగి వ్యక్తిగత అవసరాల కోసం పనిచేయని రోజుల్లో వినియోగించుకునేది అని తెలిపారు. యాజమాన్యం స్వయంగా ఎన్నికల నిర్వహణ కోసం డ్యూటీపై పంపుతున్న ఉద్యోగులకు స్పెషల్ లీవ్ వర్తింపజేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఫలితంగా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు వార్షిక టోటల్ మాస్టర్స్‌లో పొందుపరచకపోవడం వల్ల ఆర్జిత లీవుల నష్టం, అలవెన్సులు, ప్రోత్సాహక ఇన్సెంటివ్ వంటి అనేక ప్రయోజనాలు నష్టపోతున్నారని వివరించారు.



# మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు

### జిల్లా ఎస్‌పి నితికా పంత్



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** గురువారం నుండి జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్పి నితికా పంత్ అన్నారు. సిర్పూర్ యు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు భద్రతా చర్యలను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమలులో ఉన్నందున నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ విద్యాసాగర్, ఎస్‌ఐ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్‌లో జిజ్ఞాస ప్రయోగశాల

**ప్రజాపక్షం /హాజీపూర్ :** చందనాపూర్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిజ్ఞాస సంచార విజ్ఞాన ప్రయోగశాల నిర్వహించారు. బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో 4వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు, శరీర అవయవాలు, వివిధ రకాల నమూనాల గురించి విద్యార్థులకు విపులంగా తెలియజేశారు. జిజ్ఞాస సంచార ప్రయోగశాల గైడ్ టీచర్లు లక్ష్మణ్, సంపత్ విద్యార్థులను అభినందించి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. లక్ష్మణ్, సంపత్, సంతోష్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



# జిపి ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**ప్రజాపక్షం / వరంగల్ :** జిల్లాలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో బుధవారం రాండమైజేషన్ నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడతలో 3వ ర్యాండమైజేషన్, మూడవ విడతలో 2వ ర్యాండమైజేషన్, మైక్రో అబ్సర్వర్ల రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేయడమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పిఓ., ఓ.పీ.ఓ లు, మైక్రో అబ్సర్వర్ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలోని రెండవ విడత లో దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, సంగెం,మూడవ విడతలో ఖానాపూర్, చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను, మైక్రో అబ్సర్వర్ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు, 731 వార్డు స్థానాలకు, రెండవ విడత 114 గ్రామ పంచాయతిలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ., లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో రెండవ విడతలో 2658, మూడవ విడతలో 2377 మంది అలాగే మొదటి విడతలో 30 ,రెండవ విడతలో 42, మూడవ విడతలో 28 మంది మైగ్రో అబ్సర్వర్ల ను పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిసిఒ నీరజ, డిపిఒ కల్పన, లీఫ్ బ్యాంక్ మేనేజర్ రాజు, డిఇఒ రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నేడు తొలి దశ గ్రామ పంచాయితి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆర్‌డిఒగోపిరామ్ పర్యవేక్షణలో బుధవారం మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్‌లో మండలంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రభుత్వ సిబ్బందికి తహశిల్దార్ ఫణి కిషోర్ రూట్‌ల వారీగా ఎన్నికల సామాగ్రిని అందించారు. మండలంలో మొత్తం 12 రూట్‌లను ఏర్పాటుచేయగా ఒక్కో రూట్‌కు నాలుగైదు గ్రామాలు ఉన్నట్లు ఆర్‌డిఒ గోపిరామ్ తెలియజేశారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలోని పోలింగ్ కేద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. నేటి ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి 2 గంటల నుండి పోలింగ్ కౌంటింగ్ ప్రారంభించి 4 గంటల లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. పోలింగ్ జరుగనున్న ఆయా గ్రామాలలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లలో ఎంపిడిఒ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, రఘునాథపల్లి గ్రామ పంచాయితి సెక్రటరీ బాల కిషన్, గ్రామ పంచాయితి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల నిర్వాహణ

## ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్



**ప్రజాపక్షం/జనగామ:**మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎన్నికల అబ్జర్వర్ రవికిరన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. మొదటి విడత చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, లింగాలఘనపురం, జఫర్‌గడ్, రఘునాథపల్లి మండలాల్లో ఎన్నికలు జరగనుండగా క్షేత్ర స్థాయిలో ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పరిశీలించారు. స్టేషన్‌ఘనపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్రిస్టిబూషన్ సెంటర్‌ను పరిశీలించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన మేటీరియల్‌ను చెక్ చేశారు. మైక్రో అబ్జర్వర్స్‌తో మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారికి కావల్సిన సమాగ్రిని వేరు చేసి సిద్దంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన ఓటింగ్ నిర్వాహణను మరోసారి చెక్ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. తాగునీరు, లైటింగ్, ఫార్కింగ్ తదితర ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. అనంతరం రఘునాథపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబూషన్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఏర్పాటు చేసిన భోజన సుదపాయాలను పరిశీలించారు. ఆర్‌డిఒ వెంకన్న, గోపిరాంతో పాటు తహాశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

# పోలింగ్ మందు 44 గంటల సైలెన్స్ పీరియడ్ అమలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు నియమావళి మేరకు సంబందిత మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు.

మొదటి విడత ః గుమ్మడిదల హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు ,సదాశివపేట, సంగారెడ్డి మండలాల్లో డిసెంబర్ 09వ తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేదం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

**రెండవ విడతః** అందోల్ ,చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడం పల్లి ,మునిపల్లి, పుల్కల్, రాయికోడ్ ,వట్పల్లి, జహిరాబాద్ మండలాల్లో డిసెంబర్ 12వ తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేదం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. మూడవ విడత ః కల్హేర్, కంగ్గి, మనూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట ,సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల్లో డిసెంబర్ 15 తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలు నిషేదాజ్ఞనలు ఉంటాయని తెలిపారు.

# పారదర్శకంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## ఎన్నికల పరిశీలకుడు ఫణీంద్ర రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధ నలు పాటించా లని జిల్లా ఎన్నికల పరిశీల కులు ఫణీంద్ర రెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మొగు ళ్లపల్లి, గణపురం మండలాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు. మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడివోలు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి వెంటనే క్షమాపణ చెప్పాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం/జనగామ :**సిపిఎంపై అసత్య ఆరోపనలు చేసిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే క్షమాపన చెప్పాలని, లింగాలఘనపురం మండల కార్యదర్శి కరుణాకర్ భార్యపై దాడి చేసిన బిఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్‌తో కలిసి జాన్‌వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటున్నారే అక్కస్సు, ఆరోపనలతో లింగాలఘనపురం మండల కార్యదర్శి కరుణాకర్ భార్య ఉపేంద్రను బిఆర్‌ఎస్ గుండాలు ఇష్టం వచ్చినట్లు దుర్బాషలాడడంతో పాటు చెప్పుల దండ వేస్తామని బెదిరించారన్నారు. మనస్తాపంతో ఉపేంద్ర ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం, బిఆర్ఎస్ గుండాలకు పోలీసులు వత్తాస్ పలకడం సరియైంది కాదన్నారు. ఇలాంటి విషయాల్లో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వలన రాజకీయ పార్టీలకు గుండాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన భేషరతుగా క్షమాపన చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మతోన్మాధానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో పాల్గొంటుందన్నారు. తెలంగాణలో అనేక మంది ప్రముఖులు ఉన్నప్పటికి ట్రంప్ మార్గ్, ఆదాని, అంబానీ మార్గ్‌లు పెట్టడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ట్రంప్ బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాసే వ్యక్తి అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి ఆహాల్య, శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, బూడిద గోపి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ శ్రేణుల గెలుపు కడియం శ్రీహరికి గుణపాఠం కావాలి

## ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం /వేలేరు:**మండలంలో జరుగుతున్న గ్రామపంచాయితీ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రేస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల,సోడశపల్లి,వేలేరు గ్రామాలలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా నిరుపేదలకు చేసింది ఏమీలేదని అన్నారు.కడియం శ్రీహరి అండదండలతో కొంత మంది దందాలకు పాల్పడుతూ అమాయకులపై దాడులకు పాల్పడడం సరైందికాదని కొన్ని పథకాలు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సరైందికాదని ఆరోపిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఇట్టబోయిన భూపతిరాజు,జోడుముంతల కిరణ్,జక్కుల మౌనిక,వెన్నం రమాదేవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోమీలు అమలుచేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలుచేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నక్కవానిగూడెం, ఇటికాలపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్, బచ్చన్నపేట, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట, నారాయణపూర్, ఆలీంపూర్, వీఎస్‌ఆర్‌నగర్, కట్కూర్, బండనాగారం, కొడవటూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, పడమటికేశవాపూర్, గోపాల్‌నగర్, కేశిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో పోతుల వెంకటేష్, కొలుగూరి రాములు, శాకంపల్లి రవీందర్ రెడ్డి, రాధ, శ్రీధర్‌గౌడ్, నరేందర్, ఆజాం, ఫిరోజ్, విజయరాములు, కళ్యాణి పరుశరాములు, రవి, కవిత, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, రాజుగౌడ్, స్వామి, నాగలక్ష్మి, స్రవంతి, రవిల గెలుపుకోరుతూ ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీగా విఫలమైందన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేస్తున్నారన్నారు.

మరో మూడేళ్లు యధావిధిగా కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అయితే కాంగ్రెస్ ఓటెయ్యండని లేదంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బచ్చన్నపేటలో యువకుడు నరేందర్‌ను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే బచ్చన్నపేటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. మండలంలో 25 గ్రామ పంచాయితీలపై గులాబిజెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య, సుధాకర్, అంబదాసు, అనిల్‌రెడ్డి, కృష్ణంరాజు, రాజనర్సు, సతీష్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/వేలేరు:** రెండవ విడుత స్థానిక సంస్థల గ్రామ పంచాయితీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు మండలంలోని వివి ధ గ్రామాలలో గల్లీగల్లీకి హోరాహోరీగా డిజె సౌండ్స్‌తో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో విజయపురి మల్లికార్జున్,బిల్ల యాదగిరి,ఇట్టబోయిన భూపతిరాజు, పీచరలో రఘునాయకుల కవిత శ్రీధర్‌రెడ్డి, మరిజె అనిత,జల్తారి రేణుక,మాచర్ల కవిత,శాలపల్లిలో కూరపాటి అశోక్,కూరపాటి శంకర్,సోడశపల్లిలో మెరుగు కోమల,వెన్నం రమాదేవి,మల్లికుదర్లలో బొజ్జ రజిత,జక్కుల మౌనిక,కమ్మగోని స్వరూప,కమ్మరిపేటలో జోడుముందల కిరణ్,రాజమల్లయ్య,మద్దెల గూడెంలో మనోజ్ కుమార్,రాజు తదితరులు సర్పంచ్,వార్డు సభ్యులు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో తిరుగుతూ తమకు కెటాయించిన గుర్తులపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్,వార్డు సభ్యులుగా గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.